


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 01-05-2026 సంపుటి: 07 సంచిక 330 పేజీలు: 8 వెల: రూ 3-00


# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..



అమరావతి, ఏప్రిల్ 30: సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం గురువారం అమరావతిలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. హోంశాఖలో కానిస్టేబుళ్లుగా ఉన్న 358 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. న్యాయ శాఖలో 21 పోస్టులు కొత్తగా క్రియేట్ చేశామని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు.దేశ రాజధాని న్యూఢిల్లీలో ఏపీ భవన్‌లో మేనేజర్ పోస్టు కొత్తగా క్రియేట్ చేశామని ఆయన వివరించారు. పంచాయితీ రాజ్ శాఖలో 20 పోస్టులు సప్రస్ చేసి.. అవసరం ఉన్న చోట ఆ పోస్టులను క్రియేట్ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు అదనంగా నిధులు కేటాయింపులు చేయాల్సి వచ్చిందన్నారు మంత్రి.ఆర్ అండ్ బికి సంబంధించి న్యూఢిల్లీలో కొత్తగా ఏపీ భవన్ నిర్మించాలని నిర్ణయించినట్లు చెప్పారు. మొత్తం 11.53 ఎకరాల్లో రూ.124.5 కోట్లతో ఈ భవనాన్ని నిర్మిస్తామని వివరించారు. దీనిని ఎన్‌బీసీసీకి ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ భవన నిర్మాణం ఏపీ సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని.. అందులో

## వెల్లడించిన మంత్రి పయ్యావుల

సమావేశ మందిరం కూడా ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని మంత్రి పయ్యావుల తెలిపారు. కొత్త ఏపీ భవనానికి ఏదైనా మంచి పేరు పెట్టాలని సీఎం చంద్రబాబు కోరారన్నారు.మున్సిపాలిటీల్లో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ఫీజులో మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి పయ్యావుల తెలిపారు. లోకల్ బాడీలలో షాపింగ్ కాంప్లెక్స్, కమర్షియల్ కాంప్లెక్స్‌లలో యూనిఫాం రేటు పెట్టి 7 శాతం పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. మున్సిపాలిటీల్లో మ్యుటేషన్ ఛార్జీలు వేర్వేరుగా ఉన్నాయని.. వాటన్నింటిని యూనిఫాం పాలసీ కిందకి తీసుకురావాలని ఈ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని వివరించారు.కృష్ణానది కరకట్టను ఆధునీకరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రూ.443 కోట్లతో ఈ కరకట్టను విస్తరించాలని నిర్ణయించామన్నారు. రాజధాని అమరావతిలో ఆఫీసుల కాంప్లెక్స్‌లకు సంబంధించి సెక్రటేరియట్, జీఏడీ టవర్స్, గ్లాస్ క్లాడింగ్, క్రౌన్ ఏర్పాటుకు రూ.2,540 కోట్ల కేటాయించినట్లు మంత్రి పయ్యావుల వివరించారు. సెల్ అండ్ కోర్ స్ట్రక్చర్ కోసం రూ.1,200 కోట్లు, క్వాంటం వ్యాలీకి 37 లక్షల చదరపు అడుగుల నిర్మాణం ఉంటుందన్నారు. ఒక్కొక్కటి 43 టవర్స్ ఉంటాయని.. రెండు టవర్స్‌లోనే అన్నిఫెసిలిటీలు ఉంటాయని చెప్పారు. అసెంబ్లీ బిల్డింగ్‌కు సంబంధించి సెంట్రల్ స్పైర్, పార్కింగ్ తదితర సౌకర్యాల కోసం నిధులు మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు వివరించారు.రూ.580 కోట్లతో ఉండవల్లిలో చేపడుతున్న ట్రంక్, అదర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు పరిపాలనా అనుమతులు ఇచ్చినట్లు మంత్రి పయ్యావుల తెలిపారు. ఎన్ 10 నుంచి ఎన్ 13 వరకూ జంక్షన్‌కు అండర్ గ్రౌండ్ కేబుల్‌లో రీ రూటింగ్‌కు రూ.100 కోట్లు అదనంగా పెంచామన్నారు. గతంలో సీఆర్డీఏ భూములను ఆర్ 5 జోన్ పేరుతో రెవెన్యూ శాఖకు ఇచ్చామని గుర్తు చేశారు. ఆ భూములను వెనక్కి తీసుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు చెప్పారు.

# ఏపీ టెన్త్ ఫలితాలు విడుదల



అమరావతి, ఏప్రిల్ 30: ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫలితాలను ప్రకటించారు. టెన్త్ ఫలితాల్లో 85.25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 81.14 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. టెన్త్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. 72.8 నుంచి 78.39కి ఉత్తీర్ణత శాతం పెరిగింది. వాట్సాప్ 'మన మిత్ర' సేవ ద్వారా 9552300009కు 'ఊతి' అని పంపి ఫలితాలను తెలుసుకోవచ్చు. ఒఇంఖ యాప్, డిజీ లాకర్ యాప్, పాఠశాల లాగిన్స్‌లో కూడా విద్యార్థులు టెన్త్ ఫలితాలను చూడవచ్చు. అలాగే ఏపీ ఓపెన్ స్కూల్ నూాఅ, ఇంటర్ ఫలితాలు కూడా విడుదలయ్యాయి. వీటిని apopenschool.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా, 'మన మిత్ర', ద్వారా చూడవచ్చు.టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు. 'మీ కృషి, అంకితభావం ఫలించాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దు. ఇది ఒక పరీక్ష మాత్రమే. మళ్లీ ధైర్యంగా ప్రయత్నించండి. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుంది' అని లోకేశ్ పేర్కొన్నారు.

## అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నాం : రాజ్‌నాథ్ సింగ్

పహల్గామ్ ఉగ్రదాడి కి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను భారత్ తన సొంత నిర్ణయం మేరకే నిలిపివేసిందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని, ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సామర్థ్యం లేక ఆపరేషన్ సింధూర్ ను ఆపేయలేదని, అది ఒక వ్యూహాత్మకమైన నిర్ణయమని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.ఈ ఆపరేషన్ మన సాయుధ దళాల సమైక్యతకు కూడా ఒక ఉదాహరణ అని, ఇందులో మన త్రివిధ దళాలు సమన్వయంతో ముందుకు వెళ్లాయని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. సొంత నిబంధనల ప్రకారమే ఆపరేషన్‌ను ప్రారంభించి సరైన సమయంలోనే దాన్ని ముగించామని, అది స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయమని అన్నారు. అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఉగ్రవాదం మానవత్వానికి మాయని మచ్చ అని చెప్పారు. దీనిపై పోరాటం కేవలం భద్రతకు సంబంధించిన విషయమే కాదని,



మానవత్వపు మౌలిక విలువలను పరిరక్షించేందుకని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై రాజ్‌నాథ్ సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశాన్ని అంతర్జాతీయ ఉగ్రవాదానికి కేంద్రంగా అభివర్ణించారు. ఉగ్రవాదం కేవలం దేశ వ్యతిరేక చర్య మాత్రమే కాదని, దానికి బహుముఖ కోణాలు ఉన్నాయని అన్నారు. దాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాక్ నిరంతరం ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. భారత్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి కేంద్రమైతే.. పాకిస్థాన్ ఇంటర్నేషనల్ టెర్రరిజానికి కేంద్ర బిందువుగా మారిందంటూ ఎద్దేవా చేశారు.

# పశుసంవర్ధక రంగానికి నూతన దిశా నిర్దేశం

- "పశుసంవర్ధక మార్గదర్శిని" ఈ - మేగజైన్‌తో రైతులకు శాస్త్రీయ మార్గనిర్దేశం
- పాడి పశువుల నుంచి కోట్ల ఆర్థిక వృద్ధి- రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు
- ప్రతి ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి/విజయవాడ, ఏప్రిల్ 30: రాష్ట్రంలో పశుసంవర్ధక రంగ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే ఉద్దేశంతో "పశుసంవర్ధక మార్గదర్శిని" ఈ–మేగజైన్‌ను రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది రైతులు పాడి పశువులు, సన్న జీవాలు, నాటు కోళ్ల పెంపకంతో అనుబంధం కలిగి ఉన్నారని తెలిపారు. 2025?26 సంవత్సరానికి పశుసంవర్ధక శాఖ ద్వారా రూ.1,76,151 కోట్ల స్థూల విలువ వృద్ధి నమోదవడం ఈ రంగ ప్రాధాన్యతను స్పష్టంగా చూపుతోందన్నారు. అయినప్పటికీ సంప్రదాయ యాజమాన్య పద్ధతులు, కూలీల కొరత, పశుగ్రాసాల లోపం, పెరుగుతున్న దాణా ఖర్చులు వంటి సమస్యల కారణంగా ఆశించిన స్థాయి వృద్ధి సాధ్యంకావడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత శాస్త్ర సాంకేతిక రంగాల వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ, అదే సమయంలో పశుసంవర్ధక రంగాన్ని వాణిజ్య సరళిలో అభివృద్ధి చేసుకునే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పాడి పశువులు, జీవాలు, నాటు కోళ్లు, పందుల పెంపకం వంటి రంగాల్లో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విశాఖపట్నంలోని రాష్ట్ర పశుగణ యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల వ్యవస్థాపక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1500 మంది శిక్షణ పొందగా, అందులో సుమారు 200 మంది రైతులు వాణిజ్యపరంగా లాభసాటిగా పశుసంవర్ధక కార్యకలాపాలను విజయవంతంగా ప్రారంభించినట్లు వెల్లడించారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన "పశు సంవర్ధక మార్గదర్శిని" ఈ–మేగజైన్‌ను ఏప్రిల్ నెల నుండి 'స్మైల్' వెబ్‌సైట్‌తో పాటు రిలయన్స్ ఫౌండేషన్ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ మేగజైన్‌లో పశు ఆరోగ్యం, పునరుత్పత్తి, పోషణ, యాజమాన్యం, మార్కెటింగ్, ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై సమగ్ర సమాచారం, విజయగాథలు, నిపుణుల సూచనలు, రైతుల సందేహాలకు సమాధానాలు అందించబడతాయని చెప్పారు. అలాగే, గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న పశుసంవర్ధక సహాయకులు, గోపాల మిత్రులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరవేయడంలో కూడా ఈ–మేగజైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.పశుసంవర్ధక రంగాన్ని సేంద్రియ, వాణిజ్య పద్ధతుల్లో అభివృద్ధి చేస్తే ఒక్క ఎకరం నుంచి సంవత్సరానికి రూ.5–6 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని మంత్రి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించినట్లుగా ప్రతి ఇంటిలో ఒక ఎంట్రప్రెన్యూర్ ఏర్పడి, వ్యక్తిగత అభివృద్ధితో పాటు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డా.వై. సింహాచలం, జాయింట్ డైరెక్టర్ డా. బైరాగి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఏపీ భవన్

విజయవాడ ఏప్రిల్ 30, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసింది. రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేబినెట్ భారీ నిధులను కేటాయించింది. దాదాపు రూ. 2,540 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. ఇందులో కృష్ణానది వరద రక్షణ పనులు, సచివాలయ భవనాల గ్లాస్ క్లాడింగ్ పనులు ప్రధానమైనవి. అలాగే, రాజధాని ప్రాంతంలో అడ్డంకిగా ఉన్న విద్యుత్ లైన్ల రీరూటింగ్ కోసం రూ. 1,180 కోట్లు , అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ పనుల కోసం రూ. 798 కోట్లు కేటాయించింది. ఉండవల్లి జోన్ మౌలిక వసతుల కోసం మరో రూ. 580 కోట్లు మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.రాజధాని కోసం భూములిచ్చిన రైతుల విషయంలో కేబినెట్

## అమరావతికి రైతులకు గుడ్ న్యూస్
## కేబినెట్ కీలక నిర్ణయాలు

సానుకూల నిర్ణయాలు తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలు చేస్తూ, మెట్ట భూములకు ఎకరాకు రూ. 40,000 , జరీబు భూములకు రూ. 60,000 చొప్పున కౌలు పెంచేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల గృహ యూనిట్ నిర్మాణ ఖర్చును పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట లభించింది.ఉద్యోగులకు ప్రమోషన్లు - కొత్త పోస్టుల సృష్టిపోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ల అంశంపై కేబినెట్ సానుకూలత వ్యక్తం చేసింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది




# సంపాదకీయం

శుక్రవారం 01-05-2026

## బ్యాలెట్ బాక్సుల్లో భవితవ్యం

ప్రజాస్వామ్య భారత్‌లో ఎన్నికలు అంటే కేవలం ఓట్లు వేయడం మాత్రమే కాదు. ఆ ఓటు ఫలితం ఏంటో తెలుసుకోవాలని ఉత్సుకత ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ముందే ప్రజల నాడిని పట్టుకోవాలని ప్రయత్నించే చర్య సర్వేలు. ప్రస్తుతం 2026లో ఐదు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ కూడా వచ్చాయి. అయితే ఈ సర్వేలు ఎలా చేస్తారు. వీటికి ఉండే చట్టబద్ధత ఏంటీ అనే విషయాలను లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఒపీనియర్ పోల్ లేదా అభిప్రాయ సేకరణ అనేది ఎన్నికలు ప్రారంభంకావడానికి ముందే నిర్వహించే సర్వే. నామినేషన్ల ప్రక్రియకు ముందు లేదా ప్రచారం జరుగుతున్న సమయంలో వీటిని చేపడతారు. ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు, వారి ప్రధాన సమస్యలు ఏంటీ, ప్రచార పద్ధతులు ఓటర్లను ఎంత వరకు ప్రభావితం చేస్తున్నాయి అనేది తెలుసుకోవడానికి సర్వేలు చేస్తారు. శాంపిల్ సైజ్ నుంచి సమాచారాన్ని సేకరిస్తారు. ఎన్నికల ప్రచారం సాగుతున్న కొద్దీ ప్రజల అభిప్రాయాలు మారే ఛాన్స్ ఉంది. అందుకే ఒపీనియన్ పోల్ ఫలితాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. ఎగ్జిట్ పోల్ అనేది ఓటు వేసిన తర్వాత బయటకు వచ్చిన ఓటరు అభిప్రాయాన్ని నేరుగా సేకరించే ప్రక్రియ. ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే పోలింగ్ కేంద్రం వెలుపల ఈ సర్వే చేస్తారు. సర్వే చేసే వ్యక్తులు పోలింగ్ బూత్ బయట వేచి ఉండి, ఓటు వేసి వస్తున్న వారిని మీరు ఎవరికి ఓటు వేశారు అని అడిగి తెలుసుకుంటారు. ఓటరు తన నిర్ణయాన్ని అమలు చేసిన తర్వాత చెప్పే మాటలు కాబట్టి ఇవి ఒపీనియన్ పోల్స్ కంటే కాస్త కచ్చితత్వానికి దగ్గరగా ఉంటాయని భావిస్తున్నారు. అయితే ఇవి కేవలం ప్రాథమిక అంచనాలు మాత్రమే. అధికారిక ఫలితాలు కావు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగడానికి కేంద్ర ఎన్నికల సంఘం కొన్ని రూల్స్ ఫ్రేమ్ చేసింది. ముఖ్యంగా ఎగ్జిట్ పోల్స్ ప్రసారంపై ఆంక్షలు విధించింది. ఎన్నికలు ఒకటి కంటే ఎక్కువ దశల్లో జరుగుతున్నప్పుడు అన్ని దశల పోలింగ్ పూర్తి అయ్యే వరకు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడించకూడదు. ఇవాళ కూడా దీన్ని అమలు చేసింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై ఆరు గంటలకు ముగిసింది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఆరున్న తర్వాత వెల్లడించారు. ఈ రూల్స్ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ ఉంటాయి. మీడియా సంస్థలు, పరిశోధన ఏజెన్సీలు, పోలింగ్ సంస్థలు వివిధ పద్ధతుల ద్వారా డేటాను సేకరిస్తాయి. క్షేత్రస్థాయిలో ఓటర్లతో మాట్లాడటం ద్వారా, టెలిఫోన్ ద్వారా ఓటర్ల అభిప్రాయం తెలుసుకుంటాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో టీంలను పంపించి సమాచారాన్ని సేకరిస్తారు. మరో వైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు అన్ని సర్వేలు డీఎంకే కూటమిదే మళ్లీ అధికారమని అంచనా వేశాయి. కానీ, ఒక్క సంస్థ మాత్రం దళపతి విజయ్ పార్టీ టీవీకే మెజార్టీ స్థానాల్లో గెలిచి, అధికారం చేపడుతుందని తెలిపింది. యాక్సిస్ మై ఇండియా సర్వే విజయ్ పార్టీ సునామీ తథ్యమని జోస్యం చెప్పింది. ఆ సంస్థ అంచనా ప్రకారం టీవీకే 98 నుంచి 120 స్థానాలు, డీఎంకే కూటమి 92 నుంచి 110, అన్నాడీఎంకే కూటమి 22 నుంచి 30 సీట్లలో గెలుస్తుందని పేర్కొంది. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడులో అధికారం చేపట్టడానికి మ్యాజిక్ ఫిగర్ 118 స్థానాలు. ఆ సర్వే అంచనా నిజమైతే విజయ్ ముఖ్యమంత్రి అవుతారు. అయితే, తుది ఫలితాలు అంచనాలకు దగ్గరగా ఉంటాయా? లేదా? అనేది మే 4న తేలిపోనుంది. అంతేకాదు, అంచనాలు తారుమారై డీఎంకే కూటమి మెజార్టీ మార్క్‌కు దగ్గరగా ఆగిపోతే విజయ్ మద్దతు కీలకమవుతుంది. రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.అయితే, గతంలో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో యాక్సిస్ మై ఇండియా సర్వేలు నిజమయ్యాయి. గతంలో ఐదు సందర్భాల్లో మిగతా సంస్థలకు భిన్నంగా దీని అంచనాలు, ఫలితాలకు దగ్గరగా ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి 359 సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఈ అంచనాలకు అనుగుణంగా ఫలితాలు వచ్చాయి. 2024లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, గతేడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల సమయంలోనూ ఖచ్చితంగా అంచనా వేసింది. మధ్యప్రదేశ్‌లో అన్ని సర్వేలూ కాంగ్రెస్ గెలుస్తుందని చెబితే.. యాక్సిస్ మై ఇండియా మాత్రం 140- 162 సీట్లు వస్తాయని జోస్యం చెప్పింది. అన్నట్టుగానే బీజేపీ 163 సీట్లతో మళ్లీ అధికారం నిలబెట్టుకుంది.ఎగ్జిట్ పోల్స్ ఎప్పుడూ ఓట్ల లెక్కింపు రోజున వాస్తవ ఫలితాలుగా మారనప్పటికీ, అవి ప్రజా చర్చను ప్రభావితం చేస్తూ, తుది తీర్పుపై ఉత్కంఠను పెంచుతాయి. ఇక బెంగాల్ విషయానికి వస్తే పీపుల్స్ పల్స్ సర్వే టీఎంసీకి 177 నుంచి 187, బీజేపీకి 95-110 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. మ్యాట్రిజ్ సర్వే టీఎంసీ 125 నుంచి 140, బీజేపీ 146-161 చోట్ల విజయం సాధిస్తుందని పేర్కొంది. అయితే, పీ-మార్క్ సర్వే మాత్రం టీఎంసీ 118-138, బీజేపీ 150-175 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. చాణక్య స్ట్రాటజీస్ కూడా బీజేపీకి ఛాన్స్ ఉందని వెల్లడించింది. బీజేపీకి 150-160 స్థానాలు, తృణమూల్ కాంగ్రెస్‌కు 130-140 స్థానాలు వచ్చే ఛాన్స్ ఉందని తెలిపింది. పోల్ డెయిరీ కూడా కమలం వికసిస్తుందని అంచనా వేసింది.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు : ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 : మే 3న సూర్యాపేట జిల్లా పరిధిలో నిర్వహించే నీట్ (యుజి) -2026 పరీక్ష కేంద్రాల వద్ద మధ్యా హ్నం 12 గంటల నుండి రాత్రి 7:00 గంటల వరకు నిషేధ ఆజ్ఞలు సెక్షన్ 163 బీఎన్ఎస్ యాక్ట్ -2023 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా




ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందుకు వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు.అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు వెల్లడించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల- సూర్యాపేట టౌన్, తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ ఢజూ.కాలేజీ, దురాజుపల్లి, చివ్వెంల, ప్రభుత్వ మోడల్ పాఠశాల, ఇమాంపేట, సూర్యాపేట రూరల్ ,తెలంగాణ సోషల్ వెలిఫర్ రెసిడెన్షియల్ గల స్కూల్ ఢ జూ.కాలేజి, ఇమాంపేట, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ ఢ జూ.కాలేజీ, ఫైర్ స్టేషన్ వద్ద, సూర్యాపేట టౌన్ వద్ద ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ సర్కార్.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



తొగుట, ఏప్రిల్ 30 : ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా నుండి మొదలుకొని కొనుగోలు వరకు రైతులను అరి గోస పోసుకుంటున్నారని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. తొగుట వ్యవసాయ మార్కెట్ లో గత 15రోజులుగా పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు చేయకపోవడం, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లు నత్త నడకన సాగడంపై నిరసిస్తూ తొగుట మార్కెట్ ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలు ధరించి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ లో రైతు డిక్లరేషన్ పేరిట అలివికాని హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు.. యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడ్డారని, యూరియా కావాలంటే యాప్ ఇచ్చారని విమర్శించారు. మండు టెండల్లో అష్టకష్టాలు పడి పంటలు పండిస్తే కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నరన్నారు. ప్రభుత్వానికి రైతు సమస్యలపై ముందు చూపు కొరవడిందని, నాడు కేసీఆర్ హయాంలో పంట కొనుగోలుకు ముందస్తు ప్రణాళిక ఉండేదన్నారు.తొగుట మార్కెట్‌లో 4900 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు చేసినా ఒక్క పైసా కూడా రైతులకు రాలేదన్నారు. మార్కెట్‌లో గత 15 రోజులుగా 50 టన్నుల వరకు పొద్దు తిరుగుడు ధాన్యం పేరుకు పోయిందని, కేంద్ర ప్రభుత్వ టార్గెట్ అయిపోతే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. వరి ధాన్యంను రాష్ట్రం మొత్తంలో బీ గ్రేడ్‌లో కొనుగోలు చేయడం అంటే రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు. మార్కెట్ కు ధాన్యం తీసుకువోస్తే గేట్ కు తాళం వేయడమే ప్రజా పాలననా అని మాజీ సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు గోస, యూరియా గోస, కొనుగోలు గోసలతో రైతులు విసిగి పోయారని వెంటనే కొనుగోళు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోవడంతో ఎస్ఐ రవికాంత్ రావు ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళనను విరమింపజేశారు. అనంతరం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గంగసాని రాజిరెడ్డి,బక్క కనకయ్య, నాయకులు సిలివేరి మల్లారెడ్డి,వేల్పుల స్వామి, దోమల కొమురయ్య, సుతారి రమేష్, కుర్మ యాదగిరి, నరేందర్ గౌడ్,మాదాసు అరుణ్ కుమార్,రడం భాస్కర్ గౌడ్,ఎల్లం, మంగ నరసింహులు, అంజయ్య, భిక్కనూరు శ్రీశైలం,మంగ యాదగిరి, అనిల్ కుమార్, మాదారం ప్రశాంత్, బోయిని శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, సుతారి రాంబాబు, బిక్కనూరి సంతోష్, జహంగీర్, పర్శరాములు, నాగయ్య, మల్లేశం తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 14 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసు.. కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: 14 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసుకు సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా అబార్షన్ చేసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది. 14 ఏళ్ల బాలికకు సంబంధించి 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయంపై ఎయిమ్స్ (ఎఐఓఎ) వైద్యులు సుప్రీంకోర్టులో 'క్యూరేటివ్ పిటిషన్' దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది.గర్భం దాల్చిన ఈ దశలో(30 వారాలు) గర్భవిచ్ఛిత్తి చేస్తే.. భవిష్యత్తులో బాలిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఎయిమ్స్ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కోర్టు స్పందిస్తూ.. వైద్యుల సూచనల నేపథ్యంలో.. తుది నిర్ణయాన్ని బాధితురాలు, ఆమె తల్లిదండ్రులకే వదిలేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా దానిని తొలగించుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది.

### పోయిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్,చాదర్ఘాట్ పోలీసులు (11) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను విజయవంతంగా స్వాధీనం చేసుకుని, వాటిని అసలైన యజమానులకు అప్పగించారు. దొంగతనం, ఎక్కడో పెట్టేసి మర్చిపోవడం, లేదా ప్రమాదవశాత్తు పోగొట్టుకోవడం వంటి కారణాల వల్ల ఈ ఫోన్లు పోయాయని, బాధితులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (అఇఐఫీ) పోర్టల్ ద్వారా ఫిర్యాదులు చేశారని తెలిసింది. ఈ ఫిర్యాదుల ఆధారంగా, పోలీసులు చాదర్ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆ పరికరాలను గుర్తించి, బాధితులకు తిరిగి అప్పగించారు. టెలికమ్యూనికేషన్ల శాఖ ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్, అప్పటి నుండి పనిచేస్తోందని మలక్పేట్ ఏసీపీ కె. సుబ్బారామి రెడ్డి, చాదర్ఘాట్ ఇన్స్పెక్టర్ బ్రహ్మ మురారి కసాని తెలిపారు. తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న పౌరులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్, ఎన్సీఆర్పి పోర్టల్ ద్వారా లేదా 1930 హెల్ప్‌లైన్కు ఫోన్ చేసి ఫిర్యాదులు నమోదు చేయాలని వారు సూచించారు. చాదర్ఘాట్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

## యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలి : డీజీపీ శివధర్ రెడ్డి




హైదరాబాద్ : రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమిలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్ల సుదీర్ఘకాలంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగిలాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, యువ పోలీస్ అధికారులు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు.ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసిచారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు.

## యాదగిరిగుట్టలో కొనసాగుతున్న నృసింహ స్వామి జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలు



యాదాద్రి భువనగిరి : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో నృసింహ స్వామి జయంతి ముగింపు ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి అలంకరణ సేవను గురువారం ఉదయం ఊరేగింపు చేపట్టారు. యాగశాలలోని ప్రత్యేక వేదిక పై అధిష్టింప జేశారు. ద్వార తోరణ, మూర్తి కుంభారాధన, చతుఃస్థానార్చన లక్ష్మీనృసింహ, సుదర్శన, గరుడ మూలమంత్ర హోమాలను శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం ద్వారకోరణ మాషబలి మహా పూర్ణాహుని చేపట్టి ఏకోత్తర సహస్ర కలశావీషేకము సహస్ర ఘటాభిషేక వేడుకలను ఘనంగా నిర్వహించారు.సాయంత్రం 6.30 గంటలకు అర్చన, తదుపరి వేదస్వస్తి, సృసింహ అవిర్భావము. ఋత్విక్ సన్మానము మహానివేధన, తీర్థ ప్రసాద గోష్ఠి ఉత్సవ పరిసమాప్తి చేపట్టనున్నారు. అనుబంధ పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం, దబగుంటుపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నృసింహ జయంతి ఉత్సవాల సందర్భంగా ముగింపు ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగంగా చూపిస్తూ మ్యాప్.. వివాదంపై భారత్‌కు నేపాల్ ఎయిర్‌లైన్స్ క్షమాపణలు..

మ్యాప్ వివాదంలో చిక్కుకున్న నేపాల్ ఎయిర్‌లైన్స్.. భారత్‌కు క్షమాపణలు చెప్పింది. జమ్మూ, కశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగంగా చూపుతూ ఉన్న తన నెట్‌వర్క్ మ్యాప్‌ను నేపాల్ ఎయిర్‌లైన్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. క్షణాల్లో ఆ మ్యాప్ వైరల్ అయి విమర్శలు వెల్లువెత్తాయి. వెంటనే స్పందించిన నేపాల్ ఎయిర్‌లైన్స్ నష్ట నివారణ చర్యలకు దిగింది. భారత్‌కు క్షమాపణలు చెప్పింది'మా సోషల్ మీడియా ఛానెళ్లలో ఇటీవల పంచుకున్న నెట్‌వర్క్ మ్యాప్‌లోని లోపానికి మేము హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాము. ఆ మ్యాప్‌లో అంతర్జాతీయ సరిహద్దులకు సంబంధించి చాలా పెద్ద నిర్మాణ దోషాలు ఉన్నాయి. అవి నేపాల్, నేపాల్ ఎయిర్‌లైన్స్ అధికారిక అభిప్రాయాన్ని ప్రతిబింబించవు' అని నేపాల్ ఎయిర్‌లైన్స్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. అంతకు ముందు పెట్టిన నెట్‌వర్క్ మ్యాప్ పోస్ట్‌ను డిలీట్ చేసింది. జరిగిన తప్పిదంపై అంతర్గత సమీక్ష నిర్వహిస్తున్నట్టు వెల్లడించింది కాగా, నేపాల్ ఎయిర్‌లైన్స్‌పై సోషల్ మీడియాలో భారతీయులు భారీగా ట్రోలింగ్‌కు దిగారు 'బాయ్‌కాట్ నేపాల్ ఎయిర్‌లైన్స్' హ్యాష్‌ట్యాగ్‌ను వైరల్ చేశారు. భారత విదేశాంగ శాఖ, విమానయాన మంత్రిత్వ శాఖలు వెంటనే నేపాల్‌పై దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్లు చేశారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసినట్టు ఉందని కామెంట్లు చేశారు. కాగా, ఇప్పటివరకు ఈ ఘటనపై భారత విదేశాంగ శాఖ స్పందించలేదు.



# ఏపీకి 11,056 కోట్లు..

విజయవాడ, ఏప్రిల్ 30, ఒక ఎకో సిస్టం డెవలప్ కావాలంటే అక్కడ అనుకూల పరిస్థితులు సృష్టించాలి. అవి సృష్టించాలంటే అక్కడి నాయకత్వానికి దూర దృష్టి ఉండాలి. అలాంటి దూర దృష్టి ఉన్న నాయకుడు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలడు. దానికోసం అవకాశాలను సృష్టించగలడు. అంతిమంగా ఆ ప్రాంతాలను గొప్పగా వృద్ధి చేయించగలడు. అలాంటి నాయకుడే ఇప్పుడు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన దార్శనికత వల్ల ఏపీ కథ మొత్తం మారిపోయింది.ఏ ప్రభుత్వానికైనా ఆదాయం అత్యంత అవసరం. ఎందుకంటే ఆదాయం ఉంటేనే అభివృద్ధి పనులు చేయడానికి సాధ్యమవుతుంది. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలవుతుంది. ఆదాయం రావాలంటే ప్రజల్లో నమ్మకం పెరగాలి. కొనుగోలు శక్తి పెరగాలి. అప్పుడే ఆర్థిక వృద్ధి.. అభివృద్ధి సాధ్యమవుతుంది.. ఏపీ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది.. ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉండేది. అప్పులు మాత్రం దారుణంగా ఉండేది. ఈ క్రమంలో నాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. తన అనుభవాన్ని మొత్తం రంగరించారు. ఫలితంగా ఏపీ రాష్ట్ర అభివృద్ధి బాట పట్టింది.ఏపీ రాష్ట్రానికి సంబంధించి రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయాన్ని పరిశీలనకు తీసుకుంటే.. గత ఆర్థిక సంవత్సరం అద్భుతమైన వృద్ధి కనిపించింది. అంతకుముందు ఏడాదితో పోల్చి చూస్తే ఇది ఏకంగా 25% ఎక్కువ. బడ్జెట్ అంచనాలను దాదాపు 98.4% సాధించింది. 2024-2025లో 8, 847 కోట్లుగా ఉన్న ఆదాయం.. 2025-26 లో 11,056 కోట్లకు చేరుకుంది. డిజిటల్ విధానం, పరిపాలన సంస్కరణల వల్ల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో పెరుగుదల కనిపించింది.. ఈ స్థాయిలో ఆదాయం సాధించడం అంటే మామూలు విషయం కాదు.. పైగా ఇంతటి వృద్ధి అన్ని రకాల వసతులు ఉన్న రాష్ట్రాల్లో కూడా సాధ్యం కాలేదు. కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టడం.. రాజధాని నగరంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతూ ఉండడం.. ప్రభుత్వపరంగా సానుకూల నిర్ణయాలు కనిపిస్తూ ఉండడంతో.. ఏపీ రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం అమాంతం దూసుకుపోయింది.. ఇదే జోరు గనుక కొనసాగితే వచ్చే రోజుల్లో కూడా ఆదాయం మరింత పెరుగుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు“ఆంధ్రప్రదేశ్లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. ఒకప్పటి మాదిరిగా ఒత్తిడి లేదు. అన్ని అనుమతులు త్వరగానే వస్తున్నాయి. భూమి కేటాయింపులు కూడా

### ఇదీ బాబు మార్క్ పరిపాలన.. సంపద..

జరిగిపోతున్నాయి.. ప్రభుత్వం రంగంలోకి దిగి అన్ని రకాల అనుమతులు త్వరగానే లభించేలా చేస్తుంది. ముఖ్యంగా డిజిటల్ విధానంలో భూ వ్యవహారాలు సాగుతున్నాయి. దీనివల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోతున్నాయి. ఇవి మార్పునకు సంకేతంగా కనిపిస్తున్నాయని” భూములు కొనుగోలు చేస్తున్న వారు అంటున్నారు.విశాఖపట్నం ప్రాంతాన్ని పర్యాటకంగానే ఇప్పటిదాకా చూశారు. అయితే ఆ నగరంలో మరో కోణాన్ని చూశారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. అందువల్లే ఈ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన శ్రీకారం చుట్టారు. 2014 నుంచి 2019 వరకు విశాఖపట్నంలో విస్తృతంగా రోడ్లను నిర్మించారు. ఐటీ కార్యకలాపాలకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని కార్పొరేట్ కంపెనీలకు సంకేతాలు పంపించారు. దీంతో మనదేశంలో పేరుపొందిన కంపెనీలు శాఖలను ఏర్పాటు చేశాయి. 2019లో ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత ఐటీ కార్యకలాపాలు మందగించాయి.మళ్లీ ఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం రూపు రేఖలు మారిపోతున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా ఐటీ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఇప్పటికాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా పనిచేసే డేటా సెంటర్లు కూడా విశాఖపట్నంలో ఏర్పాటు కాబోతున్నాయి. దీనికి తోడు క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో కూడా విశాఖపట్నం అగ్రగామిగా వెలుగొందడానికి అడుగులు వేస్తోంది. విశాఖపట్నంలో మౌలిక వసతులు పెరిగిపోవడం.. భూములు ఇవ్వడానికి రైతులు ముందుకు రావడంతో అక్కడ పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతోంది..చంద్రబాబు విశాఖపట్నం గ్లోబల్ క్యాపిటల్ గా మార్చడానికి అడుగులు వేస్తున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాద్ నగరంలో ఐటి అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేశారు. ఇప్పుడు ఏపీలో ముఖ్యంగా విశాఖపట్నంలో ఐటీ ఆధారిత కార్యకలాపాలు సాగడానికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. విశాఖపట్నం కి గ్లోబల్ గుర్తింపు తీసుకురావడానికి ఆ మధ్య జరిగిన ప్రపంచం పెట్టుబడిదారుల సదస్సులను ఉపయోగించుకున్నారు. ఈ క్రమంలోనే విశాఖపట్నంలో గూగుల్ వంటి సంస్థలు తమ కార్యకలాపాలను వేగవంతం చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించారు. కేంద్రంలో ఎలాగూ సపోర్ట్ ఉంది కాబట్టి.. చంద్రబాబు గూగుల్ ప్రతినిధులతో మంతనాలు జరపడం ఈజీ అయిపోయింది.ఐటీ మంత్రిగా నారా లోకేష్ తెరముందు ప్రయత్నాలు మొత్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను సరళీకృతం చేశారు. ప్రపంచ పెట్టుబడిదారులకు గుమ్మంగా విశాఖపట్నం ఎందుకు ఉంటుందో పదేపదే వివరించే ప్రయత్నం చేశారు. దీనికి తోడు భూముల కేటాయింపు నుంచి మొదలుపెడితే అనుమతుల వరకు ప్రతి విషయంలోనూ ఆయన చొరవ తీసుకున్నారు. అందువల్లే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చింది. గూగుల్ సంస్థ రావడంతో.. రిలయన్స్.. అదాని.. మిట్టల్ వంటి సంస్థలు కూడా వచ్చేశాయి. ఇవన్నీ కూడా ఒక విశాఖపట్నం నగరంలోనే దాదాపు మూడు లక్షల కోట్లకు మించి పెట్టుబడులు పెడుతున్నాయి. దీనిని బట్టి విశాఖపట్నం నగరానికి భవిష్యత్తు కాలంలో ఏ స్థాయిలో డిమాండ్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.. ఒక బిజినెస్ ఏర్పాటు కావాలంటే దానికి అనుకూల పరిస్థితులు ఉండాలి. ఆ పరిస్థితులను చంద్రబాబు కల్పించారు కాబట్టి.. విశాఖపట్నం గ్లోబల్ కాపిటల్ గా మారబోతోంది.

# సొంత నియోజకవర్గాలపై దృష్టి

విజయవాడ, ఏప్రిల్ 30, ఎన్నికలకు రెండున్నర సంవత్సరాలకు పైగా సమయం ఉంది. పైగా వారంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలే. అయినప్పటికీ వచ్చే ఎన్నికలపై ఇప్పటి నుంచే కొందరు ఎమ్మెల్యేలు దృష్టి పెట్టారు. గత ఎన్నికల్లో తమ సొంత ప్రాంతాలను కాదని వేరే ప్రాంతాలకు వెళ్లి వేరే నియోజకవర్గాలకు వెళ్లి పోటీ చేశారు. దీంతో ఇప్పుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో.. వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేస్తే తమ పరిస్థితి ఏమిటి అన్నది కొంతమంది ఎమ్మెల్యేలకు దిగులు పట్టుకుంది. ఇది వాస్తవం కూడా. గత ఎన్నికల్లో అంటే కూటమి ప్రభావం ఉంది. వైసీపీపై ప్రజల్లో వ్యతిరేకత కూడా ఉంది. కాబట్టి ఎవరు పోటీ చేశారు.. ఎవరు నిలబడ్డారు.. అన్నది కూడా కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్లు గమనించలేదు. కేవలం పార్టీ గుర్తులు, పార్టీ అధినేతలను చూసి వారు ఓటేశారు. కానీ వచ్చే ఎన్నికల నాటికి ఈ పరిస్థితి రిపీట్ అవుతుందా అంటే కష్టం. ఎందుకంటే ఐదు సంవత్సరాల పరిపాలన కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుంది. ఎంతో కొంత వ్యతిరేకత ఏ ప్రభుత్వం పైన అయినా ఉంటుంది. దీనికి చంద్రబాబు మాత్రం అతీతులు కారు. గత 2019 ఎన్నికల్లో ఓడిపోయిన విషయం గుర్తుండే ఉంటుంది కదా. ఈ నేపథ్యంలో ఇప్పుడు చాలామంది ఎమ్మెల్యేలు తమ తమ సొంత నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఒకవైపు పనులు చేస్తూనే.. ఎందుకైనా మంచిది అని తమ సొంత నియోజకవర్గాలపై ఒక అడుగు వేశారు. ఇటువంటి వారిలో మాజీ మంత్రులు ఉన్నారు. సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. వీరంతా తరచుగా తమ తమ సొంత నియోజకవర్గంలో పర్యటించడంతోపాటు అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా తమ అనుచరుల ద్వారా తెలుసుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను వీరు నిరంతరం తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో తమ సొంత నియోజకవర్గంలో పోటీ చేస్తే తమ గ్రాఫ్ ఏ విధంగా ఉంటుందన్న విషయాన్ని ఇప్పటినుంచి లెక్కలు కట్టుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఈ జాబితాలో మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్యే కళా వెంకట్రావుతో పాటు సీనియర్ నాయకులు, జూనియర్ ఎమ్మెల్యేలు ఇలా అనేకమంది ఉన్నారు. వీరందరి లక్ష్యం.. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించటం. అయితే తమది కానీ నియోజకవర్గంలో మళ్లీ పోటీ చేస్తే వ్యతిరేకత మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది తమకు మైనస్ గా మారుతుందని భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు తమ తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లి పోటీ చేసి మరోసారి గెలుపు గుర్రం ఎక్కి దిశగా ఆలోచన చేస్తున్నారు. అప్పుడు ఎంత వ్యతిరేక ప్రభావం ఉన్నప్పటికీ.. సొంత నియోజకవర్గంలో సొంత అనుచరులు సొంత సామాజిక వర్గం తమకు సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని నాయకులు అంచనా వేస్తున్నారు. మరి దీనికి ఎటువంటి పరిస్థితులు వస్తాయి.. పార్టీ అధినేత చంద్రబాబు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారు అనేది చూడాలి.

# మావిగన్ తో జగన్ కు బంపర్ మైలేజ్

విజయవాడ, ఏప్రిల్ 30, వైసీపీ ట్రెడిషనల్ పాలిటిక్స్ కి దూరంగా ఉండే పార్టీ. ఒక భిన్నమైన వైఖరితో సాగే పార్టీ. ప్రచారం విషయంలో చూస్తే ఆ పార్టీ తీరే వేరుగా ఉంటుంది. అవతల ప్రత్యర్థి టీడీపీ అయితే పబ్లిసిటీ విషయంలో చాలా స్పీడ్ గా ఉంటుంది. పైగా వ్యూహాలు ఎత్తుగడలలో టీడీపీని మించిన వారు ఉండరు. అలాంటి పార్టీతో వైసీపీ ఎపుడూ పోటీ పడలేని స్థితిలోనే ఉంటుంది. అలాంటివి వైసీపీ మావి గన్ అన్న ఒకే ఒక్క స్టెప్ తో ఏకంగా వంద కోట్ల రూపాయిల విలువ చేసే పబ్లిసిటీని ఫ్రీగా కొట్టేసిందా అన్న చర్చ అయితే సాగుతోంది. మావిగన్ అన్నది వైసీపీ కాకతాళీయంగా అన్నదా లేక మనసులో ఉంచుకుని సరైన సమయంలో వదిలిన పంచ్ నా లేక టీడీపీ కూటమి అమరావతి రాజధాని అన్న బలమైన స్లోగన్ ని ఎంతో కొంత అడ్డుకునేందుకు వేసిన పాచికా అన్నది తెలియదు కానీ మావిగన్ మాత్రం జగన్ నోటి వెంట రాగానే సోషల్ మీడియా మొత్తం షేక్ అయింది. అంతే కాదు ఏపీ రాజకీయమంతా మొదట షాక్ అయింది ఆ మీదట హీటెక్కిపోయింది. ఇక మావిగన్ అన్నది ట్రెండింగ్ లో ఉంటూ ట్రోలింగ్ కా బాప్ అనిపించుకుంది. ఇది నెగిటివ్ ప్రచారమా లేక పాజిటివ్ ప్రచారమా అన్నది పక్కన పెడితే వైసీపీని ఎక్కడో తీసికెళ్ళి పెట్టింది అన్నది మాత్రం వాస్తవం అని అంతా అంటున్నారు. వైసీపీ అధినేత 2017 లో నిర్వహించిన భారీ పాదయాత్ర సమయంలో వైసీపీకి వచ్చిన హైప్ పొలిటికల్ గా హైలెట్ అయిన తీరు అందరికీ తెలిసిందే. ఆ తరువాత అంతటి పొలిటికల్ వైబ్రేషన్స్ అయితే వైసీపీకి ఎక్కడా రాలేదు. అధికారంలో ఉన్నపుడు కానీ గడచిన రెండేళ్ళ విపక్ష పాత్రలో కానీ వైసీపీ డిఫెన్స్ మోడ్ లో ఉంటోంది. చాలా సార్లు సైలెంట్ మోడ్ నే నమ్ముకుంది. ఇక అనేక సార్లు కార్నర్ అవుతూ వస్తోంది. కానీ ఇన్నేళ్ళ తరువాత మళ్లీ నాటి హైప్ వైసీపీకి క్రియేట్ అయింది అంటే దానికి వన్ అండ్ ఓన్లీ రీజన్ మావిగన్ అని అంటున్నారు. మావిగన్ అన్న మూడు అక్షరాల పదం వైసీపీని పొలిటికల్ గా ఏపీ రాజకీయ తెర మీద ఫుల్ ఫోకస్డ్ గా నిలిచేలా చేసింది అని అంటున్నారు. ఇక దీని మీద జరిగిన చర్చ ఇంతా అంతా కాదు అది పాజిటివ్ గా జరిగిందా లేక నెగిటివ్ గా జరిగిందా అన్నది పక్కన పెడితే వైసీపీ అన్న పేరు ప్రతీ చోటా నానేలా చేసింది. ఆ విధంగా చూస్తే ఏప్రిల్ నెల మొదటి తేదీన వైసీపీ అధినేత జగన్ వైసీపీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టారు. ఆ రోజున ఆయన మావిగాన్ అని ప్రతిపాదించారు. అంతే నాటి నుంచి దాదాపుగా నెల రోజులుగా అదే సోషల్ మీడియాలో తెగ ట్రెండింగ్ అవుతోంది. ఎంతలా అంటే మరే టాపిక్ కూడా కనీసంగా చర్చకు నోచుకోనంతగా ఈ ఒక్క టాపిక్ తోనే వైసీపీ బహుళ ప్రచారం పొందింది. నిజం చెప్పాలంటే ఈ సమయంలో అంటే వైసీపీ భారీ ఓటమిని అందుకుని విపక్షంలో ఉంటూ కేవలం 11 సీట్లతో చతికిలపడిన వేళ ఆ పార్టీ రాజకీయంగా ఇబ్బందులు పడుతున్న వేళ వచ్చిన ఈ బూస్టింగ్ కానీ జరిగిన ప్రచారం కానీ రూపాయలలో లెక్క కడితే కచ్చితంగా వంద కోట్ల పై మాటే అంటున్నారు. అంటే పార్టీ ఖజానా నుంచి వంద కోట్లు తీసి పబ్లిసిటీ చేయించుకుంటే వచ్చే పబ్లిసిటీ ఫ్రీగానే వచ్చేసింది అన్న మాట. ఈ ప్రచారం అంతా మీడియానే మోసింది. భారీగా చేసింది. అది మెయిన్ స్ట్రీమ్ మీడియానా లేక సోషల్ మీడియానా లేక డిజిటల్ ఫ్లాట్ ఫారం నా అన్నది పక్కన పెడితే ఒక్క మావిగన్ తో వైసీపీ అచ్చంగా ఉచిత ప్రచారాన్ని వందల కోట్ల దాకా పొందేసింది. ఇందులో జనాలదే తొంబై శాతం పాత్ర అయితే వైసీపీ నుంచి మావిగాన్ ని సమర్ధించుకుంటూ చేసిన ప్రచారం కేవలం పది శాతం మాత్రమే. అంటే ఇంతలా ఇది ప్రచారం అవుతుందని బహుశా వైసీపీ కూడా ఊహించి ఉండదు ఏది ఏమైనా వైసీపీకి ఈ సమయంలో అయితే ఇది బాగా జనంలో ఫోకస్ అయ్యేలా చేసింది మరి ఇది పాజిటివ్ గానా నెగెటివ్ గానా అన్నది పక్కన పెడితే ఒక రాజకీయ పార్టీకి కావాల్సినంత ప్రచారం అయితే దక్కింది. ఆ విధంగా వైసీపీ లక్కీ అనే అంటున్నారు.

# సొంత ఇమేజ్ పై దివ్యదృష్టి...

కాకినాడ, ఏప్రిల్ 30, రాజకీయాల్లో వారసత్వాలకు కొదవలేదు. అది పురుషులైనా మహిళలైనా ఇటీవల కాలంలో రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ పొలిటికల్ కెరీర్ను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తుని నియోజకవర్గం ఎమ్మెల్యే కీలకమని చెప్పాలి. గత ఎన్నికల్లో తుని నియోజకవర్గ నుంచి మాజీ మంత్రి సీనియర్ మోస్ట్ నాయకుడు యనమల రామకృష్ణుడి కుమార్తె యనమల దివ్య పోటీ చేశారు.. విజయం కూడా దక్కించుకున్నారు. నిజానికి వైసీపీ ఇక్కడ బలంగా ఉంది. స్థానికంగా కూడా వివాదరహితంగా వైసిపి గత ఎన్నికల సమయంలో వ్యవహరించింది. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ తునిలో వైసీపీ విజయం సాధిస్తుందని చాలామంది అంచనా వేశారు. కానీ దీనికి భిన్నంగా తుని పొలిటికల్ తెరపై తొలిసారి యనమల రామకృష్ణుడి కుమార్తె దివ్య విజయం సాధించారు. పైగా ఆ సమయంలో సొంత కుటుంబంలోనే రెండు వర్గాలుగా ఏర్పడిన పరిస్థితి ఉంది, యనమల రామకృష్ణుడు సోదరుడు యనమల కృష్ణుడు వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారు. టిడిపి ఓటు బ్యాంకు చీల్చే ప్రయత్నం చేశారని పెద్ద ఎత్తున చర్చ కూడా సాగింది. యనమల దివ్య ఘన విజయం దక్కించుకున్నారు. నియోజకవర్గంలో ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఇప్పుడు రెండు సంవత్సరాలు గడిచిపోయిన తర్వాత మరి ఆమె పరిస్థితి ఏ విధంగా ఉంది.. నియోజకవర్గం అభివృద్ధి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల తీరు ప్రజలకు అందుతున్న లబ్ధి వంటివి ఏ మేరకు దివ్యకు పేరు తీసుకు వస్తున్నాయి.. అనేది చూస్తే సానుకూల పరిణామాలే కనిపిస్తున్నాయని స్థానిక రాజకీయ నాయకులు చెబుతున్నారు.గత ఎన్నికల వరకు యనమల రామకృష్ణుడి పేరుతోనూ యనమల కుటుంబం పేరుతో రాజకీయాలు చేసిన దివ్య ఇప్పుడు సొంతంగానే తన ఇమేజ్ను పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారు. దీనికి తోడు వైసిపి తరఫున కార్యక్రమాలు చేసేందుకు పెద్దగా ఆసక్తి కనిపించని పరిస్థితి ఉంది. ఇది దివ్యకు మరింతగా కలిసి వచ్చింది. వ్యక్తిగతంగా ఉన్నత విద్యావంతురాలు అయిన దివ్య సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అధికారులను ముందుకు నడిపించే విషయంలోనూ చాలా విజ్ఞతతో వ్యవహరిస్తున్నారు. ఆమె వేస్తున్న అడుగులు మంచి ఫలితాన్ని అందిస్తున్నాయి. ఎక్కడ ఎమ్మెల్యే పై వ్యతిరేకత కనిపించడం లేదు. సొంత పార్టీలోనూ కలివిడితనం స్పష్టంగా ఉంది. అయితే క్షేత్రస్థాయిలో కార్యకర్తలను కలుపుకుని వెళ్లే విషయంలో ఎమ్మెల్యే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహించాలి. నియోజకవర్గంలో అభివృద్ధి విషయాన్ని పరిశీలిస్తున్నప్పటికీ వ్యక్తిగత అంశాల విషయంలో కార్యకర్తల నుంచి వస్తున్న విజ్ఞాపనలను కూడా ఆమె పరిశీలనలోకి తీసుకుంటే వచ్చే ఎన్నికల్లో వరుసగా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబుకు అందిన ఎమ్మెల్యేల రిపోర్టులో దివ్య తొలి 100 స్థానాల్లోనే ఉండడం విశేషం.

# కొంప ముంచుతున్న కృత్రిమ కొరత



కాకినాడ, ఏప్రిల్ 30,ఆంధ్రప్రదేశ్లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. విపక్షైసీపీఆయకులునిపై నిరసనలు తెలుపుతున్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఏపీలో ఈ పరిస్థితి నెలకొందని మాజీ సీఎం జగన్ విమర్శించారు. పొరుగున ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎలాంటి కొరత లేదని కూటమి అధికారంలో ఉన్న ఏపీలో మాత్రం ప్రజలకు పెట్రోల్, డీజిల్ దొరకడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అయితే సమస్యకు ప్రధాన కారణాలు పానిక్ కొనుగోళ్లు, సరఫరా ఆలస్యాలు, పరిశ్రమల డిమాండ్ మార్పులు అని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4,500కి పైగా పెట్రోల్ బంకుల్లో 10?70 శాతం మూతపడ్డాయి. కర్నూలు, నంద్యాల్, గోదావరి, విశాఖలో నో స్టాక్ బోర్డులు కనిపించాయి. రోజువారీ 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9 వేల కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలకు 50 శాతం అధిక డిమాండ్ ఏర్పడటంతో సంక్షోభం తీవ్రమైంది. దొరకదనే కారణంతో చాలా మంది అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు.పానిక్ భయంతో అనవసర కొనుగోళ్లు పెరగడం కొరతకు ప్రధాన కారణం. సాధారణ అమ్మకాలకు రెట్టింపు డిమాండ్ వచ్చింది. పారిశ్రామికులు అధిక ధరల కారణంగా రిటైల్ డీజిల్కు మారారు, వ్యవసాయ రంగంలో కూడా డిమాండ్ పెరిగింది. యుద్ధాలు, ఆయిల్ కంపెనీల రెండు రోజుల ఆలస్య సరఫరా, క్రెడిట్కు బదులు క్యాష్ డిమాండ్ కృత్రిమ కొరతను మరింత పెంచాయి.సీఎం చంద్రబాబు పరిస్థితిపై సమీక్షలు నిర్వహించారు. అధిక సరఫరా కోరారు. . మంత్రి నాదెండ్ల మనోహర్ కొరత లేదని, పోయోకపోతే డీలర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేటు సంస్థల సరఫరా ఆగిపోవడంపై కూడా చర్చించారు.పానిక్ కొనుగోళ్లు తగ్గిస్తే సమస్య త్వరగా సద్దుమణుగుతుంది. ఆయిల్ కంపెనీలు సరఫరాను మెరుగుపరచాలి, పరిశ్రమలకు ప్రత్యేక సరఫరా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం డీలర్లను పరిగణనలోకి తీసుకుని, పారదర్శకత పెంచాలి.ప్రజా సమస్యల పట్ల పోరాడాల్సిన అవసరం ప్రతిపక్ష పార్టీకి ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగట్టాల్సిన బాధ్యత కూడా ప్రతిపక్ష పార్టీ మీద ఉంటుంది. కానీ ఏపీలో ఇందుకు విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. 2024 ఎన్నికల్లో అక్కడ కూటమి జోరు ముందు వైసిపి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ప్రతిపక్ష హోదా కోసం అడుక్కోవలసిన పరిస్థితి ఆ పార్టీకి ఏర్పడింది.. ఏపీలో కూటమి ప్రభుత్వానికి సమాంతరంగా మరో పార్టీ లేదు కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ అక్కడ తుడిచి పెట్టుకుని పోయింది కాబట్టి.. వైసిపి నే అనధికారికంగా ప్రతిపక్ష హోదాలో ఉంది. ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారు.జగన్మోహన్ రెడ్డి ఆ మధ్య రైతుల సమస్యల మీద ధర్నాలు చేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక అనధికారిక ప్రతిపక్ష నాయకుడిగా అది ఆయనకు లభించిన గౌరవం. ఆయన ఆ పని చేయాలి కూడా.. కాకపోతే ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని చెప్పి ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తే జనం అసలు సహించరు.ప్రస్తుతం మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం కొనసాగుతోంది. ఇప్పటికీ ఇరాన్ హార్మోజ్ జలసంధి విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ జల సంధి మీదుగా సరుకు రవాణా కావడం లేదు. యుద్ధం నిలిపివేకు సంబంధించిన చర్చలు అర్ధాంతరంగా ముగిసిపోయాయి. కేవలం మన దేశం మాత్రమే కాకుండా.. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు మధ్య ఆసియా ప్రాంతంలో జరుగుతున్న యుద్ధం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. ఇప్పటికే బ్యారెల్ ముడి చమురు ధర పెరిగింది. ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. తగిన ఇంధన నిల్వలు ఉన్న నేపథ్యంలో కంపెనీలు కూడా పెద్దగా రేట్లు పెంచలేదు. అయితే కమర్షియల్ డీజిల్ ధర పెరిగిన నేపథ్యంలో.. మిగతా డీజిల్ కు డిమాండ్ పెరిగింది. పైగా ఆయిల్ కంపెనీలు సప్లై తగ్గించాయి. దీంతో డిమాండ్ పెరిగిన నేపథ్యంలో బంకుల వద్ద ప్రజల క్యూలు కడుతున్నారు. ఇదే క్రమంలో పానిక్ బయింగ్ పరిస్థితి ఏర్పడింది. ఇది దేశం మొత్తం మీద ఉంది.ఈ పరిస్థితికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కారణమని ట్విట్టర్లో ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. పైగా ఒక వీడియోను విడుదల చేశారు. వాస్తవానికి ప్రపంచ వ్యాప్తంగా విపత్కర పరిస్థితి ఉంటే చంద్రబాబు ఏం చేస్తారు.. చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల ఏపీలో ఇంధన కొరత ఏర్పడిందని జగన్మోహన్ రెడ్డి ఆరోపించడం ఎంతవరకు న్యాయం.. అసలు ఇలాంటి సమయంలో రాజకీయాలు చేయడం అవసరమా.. ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలు చేస్తారా.. ఇప్పుడు ఇవే ప్రశ్నలను కూటమి నేతలు సంధిస్తున్నారు.. ఇప్పటికైనా జగన్ తను తీరు మార్చుకోవాలని సూచిస్తున్నారు.

# పల్నాడు సిఐ బలత్కారం చేశాడంటూ పోలీసులకు మహిళ ఫిర్యాదు.

### కేసు నమోదు చేసిన పోలీసులు

పల్నాడు ,సీఐ చిన్నమల్లయ్య బలవంతంగా బలత్కారం చేసాడని పోలీసులకు మహిళ ఫిర్యాదు చేయడంతో పల్నాడు పోలీసులు కేసు నమోదు చేసి మహిళను పరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గతంలో వినుకొండలో సీఐగా విధులు నిర్వహించిన చిన్న మల్లయ్య వద్ద తాను స్థలం అద్దెకు తీసుకుని, నాటుకోళ్ల ఫారం నిర్వహిస్తున్నట్లు తెలిపిన మహిళ అక్కడ ఉంటున్న తన నివాసానికి సీఐ చిన్నమల్లయ్య వచ్చి, తలుపు గడియ పెట్టి, బలవంతంగా బలత్కారం చేసాడని.. న్యాయం చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపిన మహిళ కేసు నమోదు చేసుకొని, వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేడు వైశాఖ పౌర్ణమి సందర్భంగా సూర్య దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం..

విభారే న్యూస్ ఏప్రిల్ 30 కర్నూలు జిల్లా ప్రతినిధి..జయ గురుదత్త శ్రీ గురుదత్త శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి దివ్య ఆశీస్సులతో శ్రీసూర్య నారాయణ స్వామి వారి దేవాలయంలో నేడు శుక్రవారం, వైశాఖ పౌర్ణమి సందర్భంగా శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వారి



వ్రతములు అత్యంత వైభవోపేతంగా జరుగును. వైశాఖ మాసం శ్రీ స్వామి వారికి అత్యంత ప్రియమైనది.. ఈ మాసం లో శ్రీ స్వామి వారి వ్రతం ఆచరించడం ద్వారా భక్తులు తమ ఇష్ట కామ్యార్థాలను పొందగలరు. తద్వారా శ్రీ స్వామి వారి కృపకు పాత్రులగుదురు. కావున భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొగలరు.గమనిక :- ప్రధానంగా వ్రతం చేస్తున్న భక్తులు దయచేసి ఉదయం 8:30 గంటలకు దేవాలయం లో సిద్ధం గా ఉండగలరు. భక్తులు సంప్రదాయ దుస్తులతో రావాలని మనవి.. వ్రతములో భక్తులు దయచేసి పూజారికి సహకరించగలరు.వ్రతం ప్రధానంగా - 1116/-వ్రత సంకల్పం - 116/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ -7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్..8896123777ఆఫీసు ల్యాండ్ ఫోను నెంబరు..08518-234388

## పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్...



విభారే న్యూస్ ఏప్రిల్ 30 కర్నూలు జిల్లా ప్రతినిధి..సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.కర్నూలు డిటిసి ఎస్సై జి. మల్లికార్జున,ఆదోని పిసిఆర్ ఎస్సై కె.పి. ప్రహల్లాద, కర్నూలు ఒన్ టౌన్ పియస్ హెడ్ కానిస్టేబుల్ బి.రంగడు గురువారం పదవి వీరమణ పొందారు.ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ ను శాలువ, పూలమాలతో కర్నూలు ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్,స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు,ఆర్ ఐలు నారాయణ,జావేద్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవిలోనే బడి పనులు పూర్తి---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30:జిల్లాలో అమలవుతున్న మన బడి మన భవిష్యత్తు కార్యక్రమం కింద పెండింగ్ పనులను వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో 868 పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని, వాటి పూర్తి కోసం రూ. 12.34 కోట్లు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ నిధులను సమర్ధంగా వినియోగించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని పనులు పూర్తి చేయాలని, ముఖ్యంగా టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలపై ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.విద్యార్థులకు మెరుగైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.




## ఎస్ఐ నాగరాజుకు ఘన వీడ్కోలు---




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి , ఏప్రిల్ 30: నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, 37 సంవత్సరాలపాటు పోలీస్ శాఖలో నాగరాజు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. 1989లో కానిస్టేబుల్గా చేరిన ఆయన, అంకితభావంతో హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ స్థాయిలను అధిరోహించి ఎస్ఐగా పదవీ విరమణ పొందడం గర్వకారణమన్నారు. సేవల కాలంలో ఆయన అనేక నగదు బహుమతులు, ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.పోలీస్ వృత్తి క్లిష్టమైనదైనా కుటుంబ సహకారంతో నాగరాజు విజయవంతంగా విధులు నిర్వర్తించగలిగారని, వారి కుటుంబ సభ్యులను కూడా అభినందించారు. ఆయన విశ్రాంతి జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, నాగరాజు కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులపై కమిషనర్ ఆకస్మిక తనిఖీలు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30-నంద్యాల పట్టణంలో శానిటేషన్ పనుల పురోగతిని గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ బి శేషన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, డ్రైనేజీ వ్యవస్థల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు నిరంతరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త పేరుకుపోకుండా సమయానికి తొలగించడం, కాలువలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనిచేయాలని సూచించారు.కమిషనర్ వెంట మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, శానిటేషన్ సూపర్వైజర్లు లక్ష్మినారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అడుగు తప్పితే ఆసుపత్రి బెడ్ ఖాయం!---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30:నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ సమీపంలో రోడ్డుమధ్యలో ఉన్న మ్యాన్ హోల్ మూత విరిగిపోవడంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. గత నాలుగు రోజులుగా మ్యాన్ హోల్ తెరిచి ఉండటంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.ప్రత్యేకంగా ఇది రద్దీ ప్రాంతం కావడంతో రోజూ వందలాది మంది ఈ మార్గంలో సంచరిస్తున్నారు. అప్రమత్తత లేకపోతే ఎవరైనా మ్యాన్ హోల్ లో పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని వాహనాలు తప్పించుకున్న ఘటనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.సంబంధిత మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి మ్యాన్ హోల్ కు వెంటనే కొత్త మూత ఏర్పాటు చేసి ప్రమాదాన్ని నివారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జనన మరణ నమోదు క్రమబద్ధీకరణపై కలెక్టర్ ఆదేశాలు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30:జిల్లాలో జనన, మరణ నమోదు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ ద్వారా వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.ప్రైవేట్ ఆసుపత్రులు జనన, మరణ వివరాలను సమయానికి మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తల్లి డిశ్చార్జ్ సమయంలో శిశువు పేరు లేకుండానే జనన సర్టిఫికేట్ జారీ చేసి, ఏడాది లోపు పేరు చేర్చే అవకాశం కల్పించాలన్నారు.ఏడాది తర్వాత ధృవపత్రాలకు ఆర్డీఓ అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణాలను 7 రోజుల్లోపు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలలో అంత్యక్రియల ధృవపత్రాలను కార్యదర్శులు జారీ చేయాలని తెలిపారు.సీఆర్ఎస్ ఫారమ్-1, 2లను ఆన్లైన్లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని, 30 రోజుల తర్వాత నుండి ఏడాది లోపు



నమోదులకు డీఎంహెచ్ఓ అనుమతి సరిపోతుందని చెప్పారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్లో ఖచ్చితంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి

**మార్కెట్ యార్డుల్లో శానిటేషన్, ఇతర సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి**

**రైతు బజార్ లలో రైతులకే ప్రాధాన్యత**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, ఏప్రిల్ 30:- అన్ని రైతు బజార్లో ఖచ్చితంగా ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మార్కెట్ యార్డ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైతు బజార్ లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై మార్కెటింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులన్నింటినీ శానిటేషన్ పరంగా, ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో మెరుగు పరచాలన్నారు. మార్కెట్ యార్డ్ లో ఎక్కడైనా మౌలిక, తదితర సమస్యలు ఉంటే వాటిని వెంటనే సరిదిద్దాలన్నారు. ప్రజలకు మేలు జరిగే విధంగా అధికారులు పని చేయాలన్నారు. ఏం చేస్తే రైతులకు మేలు జరుగుతుంది అనేది చూడాలన్నారు. మనం ఉన్నది కేవలం రైతులకు మేలు చేయడానికి మాత్రమే అన్నారు. టాయిలెట్ లు, ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లు, సిసి కెమెరా లు అన్ని పని చేస్తుండాలన్నారు. రైతు బజార్లలో స్థలం కేవలం రైతులకు మాత్రమే ఉండాలన్నారు. హోల్ సేల్ లో కొనుగోలు చేసే దళారులకు ఎందుకు చోటు ఇస్తున్నారని కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారుల మీద అసహనం వ్యక్తం చేశారు.

## వైభవంగా నృసింహా స్వామి కళ్యాణం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30-నంద్యాల తెలుగు పేటలోని శ్రీ ఘణ మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానంలో అష్టవింశతి 28వ వార్షికోత్సవాల్లో భాగంగా నరసింహ జయంతి సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గౌతమ్ కు 590 మార్కులు--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 29: ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు 2026లో నంద్యాల జిల్లాకు చెందిన పేపకాయల వెంకట సత్య సాయి గౌతమ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించాడు. ఫస్ట్ డివిజన్లో ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లా స్థాయిలో ప్రతిభను చాటుకున్నాడు.ఫస్ట్ లాంగ్వేజ్ లో 100 మార్కులుసెకండ్ లాంగ్వేజ్ లో 100 మార్కులుగణితం లో 100 మార్కులుసామాజిక శాస్త్రం లో 100 మార్కులుసైన్స్ లో 99 మార్కులుథర్డ్ లాంగ్వేజ్ లో 91 మార్కులుఅన్ని విషయాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన గౌతమ్ తన కృషి, పట్టుదలతో ఈ ఫలితాన్ని సాధించాడు. పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తన విజయానికి కారణమని గౌతమ్ తెలిపారు.గౌతమ్ తండ్రి పి శ్రీనివాసులు ఉదయం న్యూస్ నంద్యాల జిల్లా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. కుమారుడి ఈ విజయంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

## 591 మార్కులతో యశస్విని విజయం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30: పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో బి. యశస్విని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించింది. ప్రతిభావంతుల జాబితాలో స్థానం సంపాదించి ఫస్ట్ డివిజన్తో ఉత్తీర్ణత సాధించింది. తన కృషి, పట్టుదలతో ఉన్నత ఫలితాన్ని అందుకుని పాఠశాలకే గర్వకారణంగా నిలిచింది. మార్కుల వారీగా చూస్తే ఫస్ట్ లాంగ్వేజ్ లో 100, సెకండ్ లాంగ్వేజ్ లో 95, థర్డ్ లాంగ్వేజ్ లో 99, గణితం లో 99, సైన్స్ లో



98, సోషల్ స్టడీస్ లో 100 మార్కులు సాధించింది. అన్ని విషయాలలోనూ మెరుగైన ప్రతిభ కనబరిచి సమగ్రంగా ఉన్నత ఫలితాన్ని నమోదు చేసింది.ఆర్కే9 న్యూస్ మరియు అక్షరము సాక్ష్యం ఎడిటర్ బి శివరామకృష్ణ గారి కుమార్తె అయిన యశస్విని, గెలివి పాఠశాలలో చదువుతూ ఈ ఘనత సాధించింది. విద్యార్థిని సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు.

## కళారాధన వేసవి శిబిరం ప్రారంభం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30: కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో, ఐఎంఏ, మహిళా వైద్యుల విభాగం, లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించే ఉచిత లలిత కళలు, క్రీడల వేసవి శిక్షణ శిబిరం “కళా సాధన-2026” మే 1 నుంచి జూన్ 2 వరకు కేఎన్ఎం మున్సిపల్ పాఠశాలలో జరుగుతుంది.గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ కోచ్లకు సూచనలు ఇచ్చారు. ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు.శాస్త్రీయ, ఆధునిక నృత్యం, సంగీతం, వాద్యాలు, చిత్రలేఖనం, మిమిక్రీ, కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాల్లో 32 మంది కోచ్లతో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు.జూన్ 2న ముగింపు కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు నిర్వహించి ప్రశంసాపత్రాలు అందజేస్తారు. శిక్షణ పూర్తిగా ఉచితమని తెలిపారు.విద్యార్థులు మే 1 ఉదయం నేరుగా శిబిరానికి హాజరుకావాలని కోరారు. వివరాలకు: 8142962974, 7989627760, 6300715927.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190